క్లుప్తంగా

రాత్రివేళ గస్తీ ముమ్మరం



జాతీయ రహదారిపై గస్తీ నిర్వహిస్తున్న దెందులూరు ఎస్సై వీర్రాజు, సిబ్బంది

దెందులూరు: ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ప్రతి రోజూ రాత్రి జాతీయ రహదారులు, గ్రామాల్లో గస్తీ ముమ్మరం చేసినట్టు దెందులూరు ఎస్సై ఐ.వీర్రాజు అన్నారు. బుధవారం రాత్రి మండలంలో జాతీయ రహదారులు విస్తరించిన సోమవరప్పాడు, దెందులూరు- జంగారెడ్డిగూడెం రహదారులపై గస్తీ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. రోడ్డుకిరువైపులా షాపుల యజమానులతో మాట్లాడి దొంగతనాలు, భద్రతపై పలు సూచనలు చేశారు.

లక్ష్మమ్మకు అవార్డు



ఏలూరులో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న లక్ష్మమ్మ

భీమడోలు: గుండుగొలను పీహెచ్‌సీ పరిధిలోని సచివాలయ-2 పరిధిలోని ఓ వివాహిత మహిళ అంతర్ ఇంజక్షన్ ద్వారా గర్భనిరోధక విధానాన్ని అమలు చేసుకున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అవార్డును అందుకుంది. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో మహిళ గూడపాటి లక్ష్మమ్మను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అవార్డుతో సత్కరించారు. ఆమెకు ప్రశంస పత్రాన్ని, రూ.5వేల నగదు బహుమతి అందించారు. పీహెచ్‌సీ వైద్యులు కె.శ్రీలక్ష్మీ, ప్రసాద్ బుధవారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని అవలంబిస్తే జనాభా నియంత్రణలో భాగస్వామ్యులవుతారని పేర్కొన్నారు.

నేడు అంకన్నగూడెంలో ప్రభుత్వ భవనాల ప్రారంభం

పెదవేగి : పెదవేగి మండలం అంకన్నగూడెంలో సుమారు రూ.82 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాలను, ఆర్బీకే ,హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించేందుకు మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొంటారని పెదవేగి ఎంపీడీఓ జి రాజమనోజ్ చెప్పారు. గురువారం ఉదయం ప్రారంభించనున్న ఈ కార్యక్రమాల్లో ఏలూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్, స్థానిక ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ భవనాల ప్రారంభోత్సవం తరువాత ఏలూరు గోదావరి కాన్ఫరెన్స్ హాల్లో ఇన్‌చార్జ్ మంత్రి విశ్వరూప్ ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం సమీక్ష సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెదవేగి మండలస్థాయి అధికారులు అందరూ వారి శాఖల అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలని ఎంపీడీవో వివరించారు.

జ్వరాలపై సర్వే

ఉంగుటూరు : జ్వరాలపై వైద్య బృందాలకు సమాచారం ఇవ్వాలని తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు అన్నారు. బుధవారం కాగుపాడు, పొట్టిపాడు గ్రామాల్లో ఫీవరు సర్వే నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సర్వేను లక్ష్మణరావు బుధవారం పరిశీలించారు. వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగారు. డెంగీ, మలేరియా జ్వరాలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య కార్యదర్శులు, విజయ, ఆరోగ్య సహాయకులు గణపతి, నాగమణి ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలి

ఏలూరు (టూటౌన్) : కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధికంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలని సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పళ్ళెం కిషోర్ డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేట సీపీఎం కార్యాలయం వద్ద ఏలూరు నగర కమిటీ సమావేశం బి.సోమయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివిస్తున్నారన్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో నిలువ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. అధికారులు విద్యాహక్కు చట్టం 2009ని ఖచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం ఏలూరు నగర నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాధరావు ,కె.రామాంజనేయులు, వీవీఎన్ ప్రసాద్, జి.ర వికిషోర్, వైఎస్ కనకారావు పాల్గొన్నారు.

వృద్ధులకు వస్త్రాల పంపిణీ

ఏలూరు (టూటౌన్) : మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఆళ్ల నాని రాజకీయాల్లోకి వచ్చి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక గన్ బజార్ సెంటర్లో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ నాయకులు పొలిమేర హరికృష్ణ మాట్లాడుతూ ఆళ్ల నాని ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఎస్సీ నాయకులు సొంగ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నారాయణపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



నారాయణపురంలో ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆదరణ మెండుగా ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం నారాయణపురం టూరింగుపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యతినిస్తున్నట్టు తెలిపారు. సచివాలయం, వలంటీరు వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు ప్రభుత్వ సేవలను, పథకాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. హైస్కూలు ప్రాంతం, రజకపేట, దళితపేటల్లో వాసుబాబు ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబానికి పథకాల ద్వారా ఎంత లబ్ధిచేకూరిందో వివరించి, కరపత్రాలను పంచారు. రానున్న ఎన్నికలలో సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని వాసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, మండల కన్వీనర్ మరడ మంగరావు, ఉప సర్పంచి అడపా శ్రీను, నాయకుడు బళ్ల త్రిమూర్తులు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వీవర్సు జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, తల్లాపురం మాజీ సర్పంచి పైడి ముక్కల రామకృష్ణ, గంటా లక్ష్మణరావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



పెదపాడు మండలం పాతముప్పర్రులో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్టు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలంలోని పాత ముప్పర్రులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పాతముప్పర్రుకు విచ్చేసిన అబ్బయ్యచౌదరికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను ఆయన వివరించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, బల్క్‌మిల్క్ సెంటర్లు నిర్మిస్తున్నట్టు చెప్పారు. వీటితోపాటు గ్రామంలో రహదారులు అభివృద్ధి చేసామన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ద్వారా రూ.50వేల నుంచి రూ.8లక్షల వరకు లబ్ధి చేకూర్చుతున్నట్లు చెప్పారు. పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, పాత ముప్పర్రు సర్పంచ్ మెడబలిమి స్వరూపరాణి సంతోష్‌కుమార్, స్థానిక నాయకులు కొండే లాజరు, గొట్టాపు నర్సింహారావు, గుణుపూరు మహేష్, బత్తుల ఏసురాజు, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



పోలసానిపల్లిలో కౌలు కార్డును అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



యర్రమళ్లలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు: ప్రతి కుటుంబానికీ మేలు చేయాలన్న లక్ష్యంతోనే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పోలసానిపల్లిలో బుధవారం జగనన్న సురక్ష పథకం బహిరంగ సభకు సర్పంచ్ షేక్ రహీమాబేగం హసీనా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్న ఏకైక లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ వారి గడపగడపకు పథకాలు అందిస్తున్నారన్నారు. లంచాలు లేని పాలనను ప్రజలకు అందించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను అందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కిన ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం గ్రామంలోని 471 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే వాసుబాబు చేతుల మీదుగా అందించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ పి.విజయరాజు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు పాము సునీతామాన్‌సింగ్, ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నాయకులు చిలపర్తి రామారాయుడు, చెరుకూరి మధు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఏపీఎం సురేష్, ఏపీవో పద్మ, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, ఇతర శాఖల ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై బురదజల్లే వారిని తరిమికొట్టాలి

ఉంగుటూరు: ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని పవన్, చంద్రబాబు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. వలంటీర్ వ్యవస్థపై పవన్ అనుచిత వాఖ్యలు చేయడాన్ని వాసుబాబు తప్పుపట్టారు. బుధవారం ఉంగుటూరు, నీలాద్రిపురంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో వాసుబాబు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేసిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. ప్రభుత్వంపై బురదజల్లే వారిని తరిమికొట్టాలన్నారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్ సీపీ పాలనకు ఒక్కసారి బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. రూ.6 కోట్లతో నాచుగుంట, నీలాద్రిపురం పంచాయతీల్లో సిమెంటు, తారు రోడ్లు నిర్మించామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా రూ.12.94 కోట్లు నాచుగుంట పంచాయతీ పరిధిలోని లబ్ధిదారుల ఖాతాల్లో ఈ నాలుగేళ్లలో జమ చేసినట్టు వాసుబాబు వెల్లడించారు. రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదార్లను యర్రమళ్లలో ప్రారంభించామన్నా. నాచుగుంటలో సర్పంచి ఏలేటి సునీత, నీలాద్రిపురం చదలవాడ రాజేంద్ర, అధ్యక్షతన నిర్వహించిన సభలలో మండల ప్రత్యేక అధికారి జి. వెంకటరమణ, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వైసీపీ నాయకులు, అధికార్లు పాల్గొన్నారు. యర్రమళ్లలో రూ.20 లక్షలతో నిర్మించిన రహదార్లకు సంబంధించిన శిలాఫలకాన్ని వాసుబాబు ఆవిష్కరించారు.

వలంటీర్లతో ఎంతో మేలు



భీమడోలు: గ్రామ వలంటీర్ వ్యవస్థ వల్లే ఎంతో లబ్ధి పొందాను. మా క్లస్టర్ వలంటీర్ వెంకటలక్ష్మి మా కుటుంబానికి అవసరమైన ప్రతి పథకాన్ని అందించి తన సేవాగుణాన్ని చాటుకుంటోంది. ఏడాదిన్నర క్రితం నా భర్త రాంబాబు గుండెపోటుతో మృతి చెందాడు. నాకు ఇద్దరు పిల్లలు. దిక్కుతోచని పరిస్థితి నాది. ఇంటికి వచ్చి వితంతు పింఛన్ అందించింది. నా భర్త మరణం వల్ల తీవ్రంగా నష్టపోయిన మా కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం రూ.లక్ష వచ్చేలా తన వంతు కృషి చేసింది. నా భర్త రాంబాబు బతికి ఉండగానే ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం మంజూరైంది. ప్రస్తుతం జగనన్న కాలనీలో ఇల్లు నిర్మిస్తున్నాం. మా కుటుంబానికి వలంటీర్ చేసిన సేవను మరవలేను. పుట్టెడు దుఃఖంలో ఉన్న మా కుటుంబానికి ఆసరాగా నిలిచింది. ఇలాంటి వ్యవస్థను పవన్ కల్యాణ్ కించపర్చేలా మాట్లాడడం సరికాదు.

– గుడిపూడి భవానీ, వితంతువు, పోలసానిపల్లి

వలంటీర్ల సేవలు ఆదర్శనీయం



ప్రతి నెల 1వ తేదీన వేకువజామున 5.30 గంటలకు ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతలకు పెన్షన్ నగదు అందజేయడంతో పాటు వలంటీర్లు చేసే అన్ని సేవలు తృప్తికరంగా ఉన్నాయి. సకాలంలో వారు చేసిన సేవలు ఆదర్శనీయం. కరోనా సమయంలో రోగులతో సొంత కుటుంబ సభ్యులు కూడా మాట్లాడటానికి కూడా సాహసించని సమయంలో వలంటీర్లు ముందుకు వచ్చి పెన్షన్, కూరగాయలు, మందులు పంపిణీ చేశారు. రోగుల బాగోగులు అడిగి తెలుసుకునేవారు.

– యలమర్తి రేవతి, గ్రామ సర్పంచ్, పెరుగ్గూడెం

స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి



పోలసానిపల్లిలో జలజీవన్ మిషన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: స్వచ్ఛమైన తాగునీటిని అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పోలసానిపల్లిలో జలజీవన్ మిషన్ నిధులు రూ.20 లక్షలతో పూర్తి చేసిన కొత్త మంచినీటి పైపులైన్లు, ఉచిత కుళాయి కనెక్షన్లు వంటి పలు అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా తన వంతు కృషి చేసారన్నారు. పాత మంచినీటి పైపులైన్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంతోపాటు ఉచితంగా కుళాయి కనెక్షన్లు అందించారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ పి.విజయరాజు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్ర ప్రసాద్, మండల సాగు సలహా సంఘం చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, ఇతర శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



జోగన్నపాలెంలో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ , ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శనీయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. బుధవారం పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ ఆధ్వర్యంలో జోగన్నపాలెంలో రూ. 40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్లు ప్రారంభించారు. సచివాలయంలో వివిధ కార్యాలయాలను జెడ్పీటీసీ, సొసైటీ చైర్మన్, ఎస్సై వీర్రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. జిల్లా కార్యదర్శులు సప్పా మురళి, కట్టా ఏసుబాబు, కొంగర రత్నకుమార్ అబ్బాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

పెదవేగి : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. బుధవారం పెదవేగి మండలంలోని జగన్నాధపురంలో కోర్టేవా అగ్రి సైన్స్ కంపెనీ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కోర్టేవా అగ్రి సైన్స్ మొక్కజొన్న కంపెనీ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ.10 లక్షలు వెచ్చించి, తాగు నీటి కొరత లేకుండా చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు, ఎంపీపీ తాతా రమ్య , గ్రామ సర్పంచ్ మాత్రపు కోటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, కంపెనీ ప్రతినిధులు అనంత రామ కోటేశ్వరరావు, ఉండవల్లి వెంకట్రావు, జి ఎస్ ఎస్ వి పెదబాబు, జానంపేట బాబు, బొద్దు సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : విధి నిర్వహణలో ఒకొక్కసారి విశ్రాంతి లేకుండా పనిచేసే విద్యుత్ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని పరిరక్షణపై కూడా శ్రద్ధ వహించాలని ఈపీడీసీఎల్ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ పీ.సాల్మన్ రాజు సూచించారు. బుధవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఈపీడీసీఎల్ ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ.శశిధర్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకుడు తురగా రామకృష్ణ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు తమ ప్రాణాలు పణంగా పెట్టి 24 గంటలూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. విద్యుత్ ఉద్యోగుల పరిరక్షణ కోసం విద్యుత్ పంపిణీ సంస్థ కృషి చేస్తోందని, దీనిలో భాగంగానే వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులకు నేత్ర వైద్యుడు డాక్టర్ సదాశివరావు, ఆయుష్ ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌వీ సాయికృష్ణ, కె.రమ్య, బి.భానుకిరణ్ తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.ఝాన్సీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో పారదర్శక పాలన



జోగన్నపాలెంలో జగనన్న సురక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: జగనన్న ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని పేద, బడుగు, బలహీన, మైనార్టీ, గిరిజన సంక్షేమ అభివృద్ధి ధ్యేయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవలందిస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. బుధవారం జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యమన్నారు. జోగన్నపాలెంలో 300 సర్టిఫికెట్లు పంపిణీ చేయడానికి సిద్ధం చేశారన్నారు. జెడ్పీటీసీ లీలానవకాంతం, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించామన్నారు. జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యాయని అన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు ఘన సత్కారం: జోగన్నపాలెం గ్రామానికి తొలిసారి అధికార హోదాలో వచ్చిన జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ ఘనగా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మాజీ ఎఎంసీ చైర్మన్ మేకా సుధాకర్, పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు కామిరెడ్డి ఆనంద్ బాబు, పర్వతనేని వెంకట్రాజు, కొలుసు గణపతిరావు, తోట అచ్చియ్య, మెండెం సంతోష్‌కుమార్, పోకల రాంబాబు, కోటే నాగమల్లేశ్వరి కుమార్, చిలకా వెంకటసుబ్బారావు, కొమ్మిన రాము పాల్గొన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి జోగన్నపాలెం వంతెన నుంచి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వందలాది మంది బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

ప్రజలకు జగనన్న సురక్ష సేవలపై అవగాహన కల్పించాలి

పెదపాడు: ప్రజలకు జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి, డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మండలంలోని వీరమ్మకుంటలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలను పంపిణీ చేసారు. అనంతరం మొక్కలు నాటారు. తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఈఓ పీఆర్డీ సూర్యకుమార్, ఎంపీటీసీ పూడి అప్పలస్వామి, నాయకులు గుణుపూరు మహేష్, పూడి రంగప్పారావు పాల్గొన్నారు.

ఉచితంగా 11 రకాల ధ్రువపత్రాలు

పెదవేగి : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించే గ్రామ సభలో 11 రకాల ధ్రువపత్రాలను దరఖాస్తుదారులకు ఉచితంగా అందిస్తామని పెదవేగి ఎంపీపీ తాత రమ్య అన్నారు. బుధవారం మండలంలోని పినకడిమి, రాయన్నపాలెంలో గ్రామ సభలను నిర్వహించి దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందించారు. పినకడిమి సర్పంచ్ పలగాని సునీత శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీటీసీ గడ్డం సుజాత, కడమంచి రంగారావు, రాయన్నపాలెం గ్రామ సర్పంచ్ పర్వతనేని రమాదేవి, ఎంపీటీసీ మట్ట రాగిణి, రాట్నాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ చల్లగోళ్ల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి రాజ్ మనోజ్ పాల్గొన్నారు.